మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 10 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# పల్లెల సర్వతోముకాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధి ముసుగులో దోచుకుని దాచుకున్నారే తప్ప అభివృద్ధి ఎక్కడ లేదు
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలన్ని నిర్వీర్యం
- మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే మేఘారెడ్డి
- రూ: 13.92 కోట్లతో సిసి రోడ్లు డ్రైనేజీలకు భూమి పూజలు ప్రారంభోత్సవాలు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామం సర్వతోముకాబి .వృద్ధి సాధిస్తుందని, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగానే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని పలు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ఆయన స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలన్ని నిర్వీర్యమైపోయాయని, గ్రామాల అభివృద్ధి పేరుతో అందినంత దోచుకున్నారే తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల సర్వోతో ముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి రంగంలో గ్రామాలను అభివృద్ధిపరిచేందుకు ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు ఈ సందర్భంగా పెద్దమందడి మండలానికి సిఆర్ఆర్ నుంచి మంజూరైన రూ : 13 కోట్ల 92 లక్షలకు సంబంధించిన పనులకు సీ ఆర్ ఆర్ ఎస్‌సిపీ ద్వారా రెండు కోట్ల రూపాయలకు సంబంధించిన పనులకు డీఎంఎఫ్‌టీ ద్వారా మంజూరైన 9 లక్షల 50 వేల నిధులకు సంబంధించిన పనులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి మంజూరైన 32 లక్షల నిధులకు సంబంధించిన పనులకు ఎం ఆర్ ఆర్ నుంచి 78 లక్షల నిధులకు సంబంధించిన పనులకు, ఎస్ డి ఎఫ్ కు సంబంధించిన 10 లక్షల నిధులకు సంబంధించిన పనులకు ఎస్టిఎస్‌డిపి నిధుల నుంచి 1 కోటి 50 లక్షలకు సంబంధించి పనులకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా చిలకటోన్ పల్లి, వెల్టూర్, గట్ల ఖానాపూర్, అమ్మపల్లి, మద్ది గట్ల, మోజర్ల, అల్వాల,చిన్నమందడి, వీరాయపల్లి, పామిరెడ్డిపల్లి, బలిజపల్లి జంగమయ్యపల్లి, దొడగుంట పల్లి, అనకాయపల్లి తండా పెద్దమందడి, మణిగిల్ల, జగత్‌పల్లి గ్రామాలలో చేపట్టిన %ఎి%రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, బీటీ రోడ్ల



మిగతా 2లో

# రైతులు ఓటిఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- డిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**



**మక్తల్ మేజర్‌న్యూస్:** రైతులు వన్ టైంసెటిల్మెంట్ (ఓటిఎస్)ను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి పాలమూరు జిల్లా డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. ఈనెల15 వరకు రైతులకు వన్ టైం సెటిల్మెంట్ సదుపాయం అందుబాటులో ఉందని, పెరిగిపోయిన బకాయిల క్లియరెన్స్ కోసం రైతులు ఓటిఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటిఎస్‌తో అపరాధ రుసుము లేకుండా సెటిల్మెంట్ చేసుకోవాలని, వన్ టైం సెటిల్మెంట్ తర్వాత కొత్త రుణాలు మంజూరు చేయరనే భయం వద్దని, రైతులకు కొత్త రుణాలు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. దీంతోపాటు రైతులకు పొలముంటే ఇల్లు కట్టుకోవడానికి 15 లక్షల వరకు రుణం ఇస్తున్నామని, వ్యవసాయ పనులకు సంబంధించి అభివృద్ధి పనుల కోసం పది లక్షల వరకు రుణాన్ని మంజూరు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు విదేశీ విద్య చదవాలి అనుకుంటే వారికి 35 లక్షల వరకు రుణాన్ని ఇస్తున్నామని తెలిపారు. కేవలం ఆరు నెలల కాలంలో

మిగతా 2లో

# పాత ఎంపీడీవో కార్యాలయంలో షాక్ సర్క్యూట్‌తో ఎగిసిన పడిన మంటలు

**- మంటలు ఆర్పిన అగ్నిమాపక అధికారులు**



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయం (బ్లాక్ కార్యాలయం)లో ఆదివారం సాయంత్రం నిప్పు అంటుకొని భవనం లోపలి నుంచి పొగతో కూడిన పెద్ద మంటలు చెలరేగడాని అటుగా వెళ్ళిన స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి సమాచారం ఇచ్చారు ఎస్ఐ శ్రీనివాస్ ఇచ్చిన సమాచారంతో వెంటనే వచ్చిన అగ్నిమాపక శాఖ అధికారులు కృష్ణమూర్తి, వహద్దీన్, ఖదీర్, శ్రీవర్షన్ రెడ్డి, రామన్ గౌడ్లలు ఎగిసిపడుతున్న మంటలను అర్పివేసి మరింత నష్టం జరగకుండా నివారించారు. అప్పటికే కార్యాలయంలో భద్రపర్చిన పాత ఎన్నికల సామాగ్రి రూం పక్కనే గోడ బయట ఉన్న టిఫైబర్ ఏసీ కేబుల్ వైర్ కాలి బూడిదయ్యాయి. అలాగే టేకు తలుపులు, కిటికీలు, పైకప్పు అంత అగ్ని ఆహుతి కావడంతో దాదాపు రూ. 5 లక్షల వరకు నష్టం జరగవచ్చని పలువురు అంచన వేశారు. ఈఘటనపై కొందరు పలు రకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆదివారం కావడంతో కార్యాలయ సిబ్బంది ఎవ్వరు డ్యూటీలో లేకపోవడంతోనే ఎవ్వరైనా నిప్పు పెట్టి ఉండొచ్చని. షాక్ సర్క్యూట్ జరిగితే విద్యుత్ సరఫరా ఉన్న టీఫైబర్ కేబుల్స్, బ్యాటరీలు ఉన్న రూంలో మంటలు వ్యాప్తించాలని అనుమానం వ్యక్తం చేయడం గవ నార్హం, ఎంపీడీవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ సుదీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.



# సొంతింటి కలను నిజం చేసిన కేసీఆర్

**- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**



**మహబూబ్‌నగర్, మేజ ర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని దివిటిపల్లిలోని కెసిఆర్ నగర్ డబల్ బెడ్ రూమ్‌ల ప్రాంగణంలో నూతనంగా నిర్మిం చిన శ్రీశ్రీశ్రీ జిట్ట ఆంజనేయ స్వామి విగ్రహం, నవగ్రహ, ధ్వజ స్తంభం, పోచమ్మ, నాభిశిల బొడ్రాయి, ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇంటి కలను కెసిఆర్ ప్రభుత్వం సాకారం చేసిందని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధికంగా డబల్ బెడ్ రూమ్స్‌ని మహబూబ్ నగర్ నియోజకవర్గంలో నిర్మాణం చేసినట్టు చెప్పారు. పూర్తిస్థాయి వసతులు కల్పించి పేదలకుఇండ్లు అప్పగించినట్టు తెలిపారు. పూజ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయం చైర్మన్ రాజేశ్వర్గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, వెంకటస్వామి, మాజీ కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్, నవ కాంత్, దేవాలయం కమిటీ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, సురేందర్ రెడ్డి, వీరప్ప, రాఘవేందర్ యాదవ్, రామాంజనేయులు, గణేష్,జిట్టా ఆంజనేయ స్వామి దేవస్థానం దేవస్థానం ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు రవీందర్ గౌడ్, కార్యదర్శి సురేందర్ రెడ్డి, డెవలప్మెంట్ కమిటీ గౌరవ అధ్యక్షులు.. తాటికొండ రాములు, ముత్యాల మధుసూదన్ రెడ్డి, అంబాదాస్, మల్లారెడ్డి టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ మరియు జీవన్ నరేందర్ గౌడ్ భాస్కర్ సాగర్ వీరప్ప వెంకటేష్ నాగరాజు చంద్రశేఖర చారి, రాజన్న, నాగేష్ గిరి యాదవ్ పాండు గంగిరెడ్డుల రాములు బసవరాజ్ సత్యం, బాలరాజు, రామస్వామి కావాలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాపన సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు ఎంపీ డీకే అరుణమ్మ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సరస్వతి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టపణ కార్యక్రమానికి ఒకరోజు ముందుగా ఆదివారం మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమం కార్యక్రమంలో పాల్గొని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే బీరప్ప బండారు ఉత్సాహాల్లో భాగంగా బీరప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జీరో ఎంటర్ప్రైజెస్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రతన్ పాండ్ రెడ్డి. సత్య యాదవ్. నర్సంన్ గౌడ్. తిరుపతి రెడ్డి. వేణుగోపాల్. పోలమోని రమేష్. కార్యకర్త తదితరులు పాల్గొన్నారు

## రైతులు ఓటిఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 360 కోట్ల రూపాయలు రైతులకు రుణాలు ఇచ్చామని, రాబోయే రెండు నెలల్లో మరో 200 కోట్ల వరకు రైతులకు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వ్యవసాయ భూమిని తాకట్టు పెట్టుకుని ఏ కార్పొరేట్ బ్యాంకులు సైతం ఇళ్ల నిర్మాణానికి, ఇతరత్ర వాటికి రుణాలు ఇవ్వవని తెలిపారు. కేవలం డిసిబి బ్యాంకులు మాత్రమే ఈ సదుపాయం ఉందని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, ఏ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, వేణు గౌడ్, చెన్నయ్య గౌడ్, గడ్డం రమేష్, పాల్గొన్నారు.

## పల్లెల సర్వతోముకాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



నిర్మాణాలకు వారు శంకుస్థాపనలు భూమి పూజలు చేశారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు వచ్చిన మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కి గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చితో ఘనంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు యువకులు మహిళలు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు జరిగే ఉర్సు ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ముస్లిం కమిటీ అధ్యక్షుడు అయుబ్ ఖాన్ విడుదల చేశారు. ఈనెల 14న రాత్రి వెండి దర్గా నమూనాతో గందోత్సవం, 15న ఉర్సు ఉత్సవాలు, చాదర్ ఊరేగింపు ఉంటుందని దర్గా కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉర్సు ఉత్సవాలలో హైదరాబాద్ వారిచే కవ్వాలి, షాద్ నగర్ వాస్తవ్యులు ఖాదర్ గోరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులాల మతాలకతీతంగా జరుపుకునే ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా దర్గా కమిటీ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు ఖాజా హుస్సేన్, రఫీ, కాశీం, దిలీప్, టాపిక్, ఖదీర్, షేక్ పాషా, మోహిన్, అశ్వక్, దిలీప్, ఇంతియాజ్, సుల్తాన్, పోసిరి గారి విష్ణు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని అడ్డుకునేందుకే కేటీఆర్ కోస్గి పర్యటన



**కోస్గి మేజర్ న్యూస్:** కొడంగల్ నియోజకవర్గంలో అవిశ్రాంతంగా కొనసాగుతున్న నియోజకవర్గ అభివృద్ధి పనులను అడ్డుకునేందుకే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోస్గిలో పర్యటిస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్ ఆరోపించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి వేలకోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధిని ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి నియోజకవర్గంలో రైతు నిరసనసభల పేరుతో ఎందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు చేసింది శూన్యమని అన్నారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని, మహిళలకు ఉచిత బస్సు, 500 కే సిలిండర్, కళ్యాణ లక్ష్మి, ఉచిత కరెంటు లాంటి పథకాలతో ప్రజల మనలను పొందిన కాంగ్రెస్ పార్టీని చూసి కేటీఆర్ ఓర్వలేక పోతున్నారని అన్నారు. గతంలో కొడంగల్ నియోజకవర్గం తీసుకున్న కేటీఆర్ ఏం అభివృద్ధి సాధించావు కొడంగల్ ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో కొడంగల్ లో ఒకరోజు పర్యటించని కేటీఆర్ ఏ మొహం పెట్టుకొని కొడంగల్ ప్రజల ముందుకు వస్తున్నావని, దీంతో ప్రజలకు గురించి నియోజకవర్గానికి రావాలని విమర్శించారు. బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని, టిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో కాలం చెల్లిందని వారు విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే కొడంగల్ లో వసూళ్ల పర్వనికి తెరలేపరని,పార్టీ నాయకులతోనే డబ్బులు తీసుకున్న చరిత్ర నరేందర్ రెడ్డి దని అన్నారు.కొడంగల్ కు డ్రామా లు వేయడానికి డ్రామారావు వస్తున్నారని,స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా వారి మోసాలను గ్రహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుడుం శ్రీనివాస్, భానునాయక్, ఇద్రిస్, వెంకటేశ్వర రెడ్డి, టెంట్ నర్సిములు,శ్రీనివాస రెడ్డి,గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఐమాక్స్లైట్లను ప్రారంభించిన బిజెపి నాయకులు



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడా గ్రామ పరిధిలో ఎస్సీ కాలనీలో కేంద్రం నిధులతో ముఖ్యఅతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి ఐమాక్స్ లైట్లు ను ప్రారంభించి వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో మొదటగా రంగారెడ్డి గ్రామం నుంచి దళితవాడ నుండి ప్రారంభించడం జరిగింది.పార్ల మెంట్ పరిధిలో ఉన్నటువంటి గిరిజన,ఎస్సీ వాడలో పూర్తి మొత్తంలో ఈ ఐమాక్స్ లైట్లు ప్రారంభించడానికి ఒక సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో ఈ తాండ అభివృద్ధి కోసం ఎంతగానో కార్యక్రమాలు చేపడుతున్నారు.అడగకుండానేఐమాక్స్‌లైట్లు ప్రారంభించడం జరిగింది.రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థిని గెలిపించి నట్లయితే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల్ బిజెపి మండల అధ్యక్షులు కాటిపాక ఆనంద్, మండల ఉపాధ్యక్షులు గంగాధర్ గౌడ్,శక్తి కేంద్ర ఇంచార్జ్ శేఖర్ గౌడ్, పెరుమళ్ళ సాయికుమార్, ఏబీవీపీ నాయకులు బాలరాజు, వార్డ్ మెంబర్ వెంకటయ్య,అంతయ్య,కృష్ణయ్యవెంకటేష్,మహేష్ విజయ్, వాసు, నిరంజన్, యాదయ్య గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తకోట శ్రీకృష్ణ ఆలయానికి రూ: 5 లక్షల విరాళం.. రెండు గోవులను అందజేసిన టిటిడి పాలకమండలి సభ్యులు మన్నె జీవన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాలోని కొత్తకోట మండల కేంద్రానికి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు మన్నే జీవన్‌రెడ్డి 5 లక్షల రూపాయలు విరాళాలతోపాటు రెండు గోవులను వితరణ ఇచ్చారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపాయ్య గారి కృష్ణారెడ్డి, జిల్లా గొర్రెల సహకార సంఘం మాజీ చైర్మన్ కురుమూర్తి యాదవ్. చిన్న తిమ్మన్న యాదవ్. సత్యం యాదవ్. హనుమంతు యాదవ్. సీనియర్ జర్నలిస్ట్ నాకొండ యాదవ్. శంకర్ యాదవ్. అద్వానీ శ్రీను. పెంటన్న యాదవ్. రామకృష్ణ యాదవ్. బాలరాజు యాదవ్. కదిరే సాయిల్ యాదవ్. నాగన్న యాదవ్ కదిరే శ్రీనివాసులు. భాస్కర్ యాదవ్. మురళి యాదవ్. ఆటో రామ్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు

## ప్రజాసేవలో నిత్యం ఉండడమే నాకు ఆత్మసంతృప్తి కలిగిస్తుంది : మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి.శ్రీధర్,




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆర్.టి.సి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యములో పదవీ కాలం ముగించుకున్న మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మీ అందరి సహకారముతో నాలుగు పర్యాయాలు కౌన్సిలర్ గా ఎన్నికై పట్టణ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని మొదటి మెట్టు వేసిన ఆర్.టి.సి రిటైర్డ్ ఉద్యోగులకు రుణపడి ఉంటాను అని అన్నారు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీధర్ మా పట్ల ఎంతో ఆప్యాయత మెలిగారని మా సంఘం అభివృద్ధికి అన్ని రకాలుగా వారు సహకరించారని వారు ఇంకా ఉన్నత పదవులు చేపట్టి మాకు పట్టణ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో అధ్యక్షులు రాంరెడ్డి ఉపాధ్యక్షులు రాంచందర్ రెడ్డి సెక్రటరీ అంజయ్య ఉపేంద్ర సత్యనారాయణ గౌడ్ రాఘవా రెడ్డి సహదేవ్ గౌడ్ సత్యారెడ్డి బీవీ రావు సత్యారెడ్డి కాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నేడు నర్వ మండలంలో ఎమ్మెల్యే పర్యటన : కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**నర్వ మేజర్ న్యూస్:** నేడు 10/02/2025నాడు మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మరియు మరికల్ మండలాలలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పర్యటనలో బాగంగా, కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో నర్వ మండలం పాతర్చేడు గ్రామంలో ఉదయం 9:00 గంటలకు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఉన్నందున చిన్నారులకు అల్పాహారం పాతర్చేడ్ గ్రామ అధ్యక్షులు లంకాల మహేష్ ఆధ్వర్యంలో జరుగును. నర్వ మండలంలోని ఉందేకోడు గ్రామంలో ఉదయం 10:00 గంటలకు బీరప్ప బండారు దేవర్ల కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. అదేవిధంగా నర్వ మండల కేంద్రంలో రైతు వేదిక నందు నర్వ మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు మధ్యాహ్నం 12:30 నిమిషాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు కిసాన్ సెల్ కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ మరియు మహిళా కాంగ్రెస్ బీసీ సెల్ మరియు ఎస్సీ సెల్, ఎన్ ఎస్ యు ఎల్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనాలని మండల అధ్యక్షులు బీసెంట్ చెన్నై సాగర్ కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుకున్న 1999-2000 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన బోధన అంశాల గురించి ఉపాధ్యాయులతో జ్ఞాపకం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా పూర్వ విద్యార్థులు ఏఏ రంగంలో స్థిరపడ్డారో తెలియజేసుకున్నారు. పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**దేవరకద్ర, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఓ కన్వెన్షన్ హాల్లో కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు 1994 - 1995 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన సమ్మేళనం ఘనంగా నిర్వహిస్తున్నారు..30 సంవత్సరాల కిందట తాము చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకొని బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలలో తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. వారు ఎవరెవరు ఏ ఏ రంగాలలో స్థిరపడ్డారు ఒకరినొకరు తెలియజేసుకున్నారు. అందకు ముందు సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు చేసి జ్యోతి ప్రజ్వల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వర్గస్తులైన గురువులు, తోటి మిత్రులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అ(పూర్వ) కలయిక




**నారాయణపేట టౌన్ మేజర్న్యూస్:** సమాజ శ్రేయస్సు కోసం యువత పాటుపడాలని శిశుమందిర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం దత్తురావు చౌదరి అన్నారు. జిల్లా కేంద్రంలోని షీలా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం 2007 -2008 సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ఆచార్యులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి పూజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆచాజీ, మాతాజీ లను జ్ఞాపికాశాలువాలతో ఘనంగా సత్కరించారు. సరదాగా ఆటపాటలతో గడిపారు. కాగ 2007-08 పదో తరగతి బ్యాచ్ తరపున పూర్వ విద్యార్థులు పాఠశాలకు సిసి కెమెరాలను అందించారు. ఆచార్యులు రాములప్ప, పద్మమ్మ, పటేల్ విజయలక్ష్మి, లక్ష్మీతో పాటు పూర్వ విద్యార్థులు సుమారు 50 మంది పాల్గొన్నారు.

## ఎర్ర శేఖర్‌ను కలిసిన పోలేమోని



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పాలమూరు జిల్లా మాజీ ఎమ్మెల్యే ముదిరాజ్ ముద్దుబిడ్డ ఎర్ర శేఖర్ ను ఆదివారం నారాయణ పేట జిల్లా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ పోలేమోని కృష్ణ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు ఇతని వెంట నారాయణ కాకర్ల భీమయ్య తదితరులు పాల్గొన్నారు

# అభిమన్యు రెడ్డి దాతృత్వం..రూ.1లక్ష 50 వేల విరాళం

### - అది గుడైన, బడైన నేను మాత్రం ప్రజల వెంటే - యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి

### - శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి అభిమన్యు రెడ్డి విరాళం



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట (డాక్) ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి,అభివృద్ధి నిమిత్తం బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి రూ. 1.50 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి,2వ వార్డు కౌన్సిలర్ బుక్క మహేష్,నాయకులు కృష్ణా రెడ్డి,లింగం,మహేష్ గౌడ్ లు ఆదివారం దేవాలయాన్ని సంద్శించి బంగారు మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి రూ. 1.50 రూపాయల చెక్కును దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కోట్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి దేవాలయాల, బడుల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయడంలో ముందుంటారని, అందులో భాగంగానే శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ అభివృద్ధి నిమిత్తం రూ ఒక లక్ష 50 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్,గుండు చంద్రశేఖర్,మిద్దె నాగరాజు,జయ శ్రీవాత్సవ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం






**రాజాపూర్ మేజర్న్యూస్:** జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ సంఘ సభ్యులుగా సంఘానికి విశేష సేవలు అందించి, జిల్లా నుండి రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయులు బి.అశోక్ కుమార్ రెడ్డి,ఎం.లక్ష్మీ, కె.నరసింహా రెడ్డి, పీఆర్టీయూ జిల్లా సంఘ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగింది.జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి అధ్యక్షత జరిగిన, ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బుచ్చారెడ్డి,నారాయణ పేట జిల్లా మాజీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం రెడ్డి,మాజీ జిల్లా గౌరవ అధ్యక్షుడు గోపాల్ నాయక్, పత్రికా సంపాదకులు అథర్ అహ్మద్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,ఎల్లయ్య,పురుషోత్తమ్ గౌడ్, కవితా రెడ్డి, వై.వి రావ్,వెంకట్ రెడ్డి, రాజాపూర్ బాధ్యులు గోపికాంత్ రెడ్డి,ఉదయ్ కుమార్ వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా బాధ్యులు, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం మహబూబ్‌నగర్ జిల్లా నూతన అధ్యక్షులుగా ఉస్కిల్ల వెంకట్రాములు



**దేవరకద్ర మేజర్న్యూస్:** ఈరోజు హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో "తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం టిపియూఎస్ తెలంగాణ రాష్ట్రం "మహబూబ్‌నగర్ జిల్లా నూతన అధ్యక్షులుగా దేవరకద్రకి చెందిన.ఉస్కిల్ల వెంకట్రాములు. నియమించి నియామక పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు. దామోదర రాజనర్సింహ."తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం. టిపియూఎస్" వ్యవస్థాపక అధ్యక్షులు. గంధం రాములు. అనంతరం "ఉస్కిల్ల వెంకట్రాములు" మాట్లాడుతూ జిల్లాలో చదువుకున్నటువంటి యువతీ యువకులకు ఎప్పటికప్పుడు ప్రైవేట్ రంగంలో జాబ్ మేళా నిర్వహిస్తూ ఉపాధి కల్పిస్తానని, అదేవిధంగా ప్రైవేట్ రంగంలో పని చేస్తున్నటువంటి ఉద్యోగులకు అన్ని రకాలుగా సహకరిస్తూ వారి సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరించేలా స్పందిస్తానని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు. టంకరి శివప్రసాద్ యాదవ్, దోమ వెంకటేష్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్లస్ పూర్ బాలాజీ దేవాలయ అభివృద్ధికి కృషి

### - ఆధ్వర్యంలో బోరు ఏర్పాటు - రూ.31వేల విలువైన హుండి అందజేత

### - భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా ఎక్లస్ పూర్ లోని బాలాజీ దేవాలయ ఆవరణలో భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి బోరును వేయించడం జరిగింది. రూ.31వేల వ్యయంతో తయారు చేయించిన హుండిని దేవాలయానికి అందజేసినట్లు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాలయంలో నీటి బోరు లేని కారణంగా భక్తులు ఇబ్బందులు పడుతున్నారని దేవాలయ నిర్వాహకులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. భక్తులు, సిబ్బంది అవసరాల దృష్ట్యా దేవాలయ ఆవరణలో నీటి బోరును ఏర్పాటు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, హనుమంతు, శ్రీనివాస్, నర్సింహులు, శివరాజ్, చామకూర నగేష్, ఎం.సంతోష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌కు భారీగా వేరుశనగ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గల బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వేరుశనగ భారీగా వచ్చింది. ఆదివారం నవాబుపేట్ సంత కారణంగా ఒక్కరోజే"8652 బస్తాల" వేరుశనగను మార్కెట్ యార్డ్‌కు రైతులు తీసుకురావడం జరిగింది,క్వింటాల్‌కు గరిష్టంగా రూ. 6489ధర పలకగా, క్వింటాల్‌కు కనిష్టంగా రూ. 4069ధర పలికినట్లు మార్కెట్ యార్డ్ కార్యదర్శి రమేష్ తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్లో ఆదివారం రోజు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు 40 ఏళ్ల తర్వాత ఒకచోట చేరుకుని ఆత్మీయ సమ్మేళనంలో తమ మధుర జ్ఞాపకాలను నెమరువేస్తున్నారు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఉత్తమ బంధాలు అనుబంధాలు కుటుంబ వ్యవహారాలను ఒకరినొకరు పంచుకున్నారు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల రుమాళ్ళ రాజశేఖర్,కట్ట సురేష్ కుమార్,అనుగొండ జగదీష్ ,డాక్టర్ శ్రీరామ్ ,మహేశ్వరం ఏసిపి లక్ష్మికాంత్ రెడ్డి, బి.ఆంజనేయులు సూర్య ,బి.శ్రీనివాసులు, ఈ.నారాయణ గౌడ్ ,నీలి శ్రీనివాసులు, నజీర్ అహ్మద్, ఎంఎస్.గోపి ,పి.ప్రాణేషాచార్య, శంకర్ లింగం, మల్లారెడ్డి, తిరుపతి, హరిదాస్ ,వి.బాబు ,జి.నరేందర్ ,సుగుణ,హేమలత, జ్యోతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దూరులో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దూరులో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 2001- 2002 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి విద్యార్థులు పెద్దూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు రుక్మ రెడ్డి మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందదాయకమని ఇలా కలుసుకుంటూ అందరూ కలిసి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తమ బ్యాచు విద్యార్థి ఏ బాలస్వామికి ఫిట్స్ వ్యాధి బారిన పడ్డాడు దాంతో తోటి విద్యార్థులు అంత కలిసి అతని కుటుంబానికి 30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు నరహరి, సుగుణ కార్యక్రమా నిర్వహకులు టి చంద్రశేఖర్, ఏం సంతోష్, ఎం శివ ప్రసాద్, యు రాముడు తదితరులు పాల్గొన్నారు

## నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ చట్టబద్ధంగా జరగాలి




**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** కోడంగల్ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ చట్టబద్ధంగా జరగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి .వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని విధాలుగా వెనకబాటు గురైన నారాయణపేట ప్రాంతానికి సాగునీరు చాలా ముఖ్యమని అయితే ఈ ప్రాజెక్టు కోసం సేకరిస్తున్న భూసేకరణ చట్టబద్ధంగా జరగాలని గ్రామ సభలను నిర్వహించి రైతులను ఒప్పించాలని అధికారులను కోరారు. రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అకస్మాతుగా రైతుల పొలాల్లోకి వెళ్లి అధికారులు సర్వేలకు పూనుకుంటే రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని అన్నారు. అధికారుల హడావుడి వ్యవహారం వల్ల నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు సర్వేకు ఆటకం కలిగే అవకాశం ఏర్పడకూడదని హితవు పలికారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకానికి రైతులు తప్పకుండా సహకరిస్తారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ ,బి బాల్ రామ్ జోషి పాల్గొన్నారు.

# ఆదివాసులు రాజకీయ సాధికారికత కోసం శిక్షణ తరగతులు

**- సోమశిలలో 12 ,13 ,14 తేదీలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శిక్షణ**

**- శిక్షణ తరగతుల అచ్చంపేట అసెంబ్లీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్**



**లింగాల, మేజర్ న్యూస్:** నాగరిక జీవనానికి దూరంగా అడవుల్లో జీవనం సాగిస్తున్న ఆదివాసి బిడ్డలు అన్ని రంగాలతో రాణిస్తూ రాజకీయాల్లో సాధికారత సాధించే విధంగా భారత కాంగ్రెస్ పార్టీ చేయూత అందిస్తు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నదని జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ఆదివాసి రాజకీయ శిక్షణ తరగతుల అచ్చంపేట అసెంబ్లీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ లోని కృష్ణ పరివాహక ప్రాంతమైన సోమశిల లో ఈ నెల 12 ,13, 14 తేదీలలో ఆదివాసీల రాజకీయ సాధికారికత కోసం నిర్వహించబోయే శిక్షణ తరగతులకు అచ్చంపేట అసెంబ్లీ కోఆర్డినేటర్ గా జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ కు బాధ్యతలు అప్పగిస్తూ మహబూబ్నగర్ ఎస్టీ సెల్ నాయకులు లింగం నాయక్ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంతు నాయక్ నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు అందరి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గంలోని ఆదివాసీలను సమీకరించి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతమయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రకృతి మీద సకల సాధికారికత ఉన్నది ఆదివాసీలకేనని అన్నారు. సమాజంలో ఆదివాసుల ఉనికి ,అస్తిత్వం ప్రశ్నార్థకమయ్యిందని అందుకే అఖిలభారత ఆదివాసి కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో పనిచేసే ఆదివాసీల కోసం రకరకాలుగా వర్క్ షాప్ ల నిర్వహిస్తున్నదని తెలిపారు. అఖిలభారత కాంగ్రెస్ ట్రైనింగ్ కమిటీ మార్గదర్శకత్వంలో 11 రాష్ట్రాలలో రాష్ట్ర, జిల్లా, బ్లాకు స్థాయిలో నిర్వహించబడే వర్క్ షాప్ లో భాగంగా సోమశిలలో 12 ,13, 14 తేదీలలో సోమశిల లో నిర్వహించే ఆదివాసి బిడ్డల రాజకీయ శిక్షణ తరగతులకు సిడబ్ల్యూసి మెంబర్, ఏఐసిసి కార్యదర్శి సచిన్ రావు, ఏఐసీసీ కార్యదర్శి, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ చైర్మన్ కొప్పుల రాజు, ఏఐసీసీ మెంబర్, ఆదివాసి ఆల్ ఇండియా కోఆర్డినేటర్ రాహుల్‌బాల్‌తో పాటు జాతీయ స్థాయి ప్రముఖులు రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ శిక్షణ తరగతులను ఆదివాసులు సద్వినియోగం చేసుకొని విజయ వంతం చేయాలని కోరారు.

# నేడు తహసిల్దార్ కార్యాలయ ముట్టడి

**- అమరచింతలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేదాకా పోరాటం ఉధృతం చేస్తాం - సిపిఎం పార్టీ నాయకుల హెచ్చరిక**




**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మునిసిపాలిటీలోని దుంపాయికుంటలో నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం (నేడు) తహసిల్దార్ కార్యాలయం ముందు లబ్ధిదారులచే పెద్ద ఎత్తున కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్ గోపి, నాయకులు ఆర్.ఎన్. రమేష్, అజయ్ లు తెలిపారు. పట్టణం లో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నది. నాయకులు మాట్లాడుతూ దుంపాయి కుంటలోని ప్రభుత్వ స్థలంలో 300 మందికి ఇండ్ల పట్టాలు అప్పటి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి ఇచ్చారు. అప్పటి నుంచి నేటి వరకు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పొజిషన్ చూపెట్టకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కి ఎన్నోసార్లు విన్నవించిన లాభం లేకుండా పోయిందని వారు ఆందోళన చెందారు. దుంపాయి కుంటలో లబ్ధిదారులు గత రెండున్నర ఏండ్లుగా గుడిసెలు వేసుకొని ఆవాసం ఏర్పాటు చేసుకుని నివాసముంటున్న ప్రజాప్రతినిధులలో, అధికారులలో ఏమాత్రం స్పందన కనపడడం లేదని వారు విచారం వ్యక్తం చేశారు. రెండవ రోజు కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్షలలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్, లబ్ధిదారులు అంజి, మహిమూద, ఈశ్వరమ్మ లు దీక్షలో కూర్చున్నారు. నేడు తహసిల్దార్ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో లబ్ధిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్. తిరుమల శ్రీనివాసులు, మంజుల, సులోచనమ్మ, అనంతమ్మ, అంజి, పెంటన్న తదితరులు పాల్గొన్నారు.

## 10న ప్రజా సంఘాల మహాధర్నా - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన హామీలు అమలు చేయాలని ప్రజల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తేదీన చేపట్టిన ప్రజాసంఘాల మహాధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య పిలుపునిచ్చారు. చలో ఇందిరా పార్క్ కరపత్రాన్ని ఆదివారం స్థానిక జడ్చర్ల వ్యవసాయ మార్కెట్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేయాలని, అందుకు అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆత్మహత్యలను నివారించడానికి రుణ వియోచన చట్టం చేయాలని, ఉపాధి హామీకి రెండు లక్షల కోట్లు కేటాయించాలని, భీమా రంగంలో 100 శాతం ఎఫ్ డి ఐ లను ఎత్తివేయాలన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకర యోచన విరమించుకోవాలన్నారు. కార్మికుల కనీస వేతనాల పెంపు రూ.26,000 ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలన్నారు.క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించే ఆశ ల ప్రసక్తి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం శోచనీయమని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట ఐక్యవేదిక చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరు సంఘీభావం తెలుపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ ,ఆంజనేయులు, శేఖర్ ,లక్ష్మీదేవి, అలివేల ,నరసమ్మ, శ్రీనివాస్ ,కుమార్, పరశురాం ,మల్లేష్ , నాగ సాయిలు , తదితరులు పాల్గొన్నారు,

# డ్రాప్ అవుట్ కాకుండా పిల్లలను పాఠశాలకు పంపించండి

**- గౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల జిహెచ్ఎం సుధాకర్ రెడ్డి**





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొందరు పదవ తరగతి విద్యార్థులు. 9వ తరగతి విద్యార్థులు. మధ్య మధ్యలో బడికి రాకుండా పనులు చేస్తుండడంతో వారి దగ్గరికి గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం సుధాకర్ రెడ్డి. ఉపాధ్యాయులు తిరుమలేష్ మరియు ఉపాధ్యాయ బృందం కలిసి లింగాల మండల పరిధిలోని దత్తారం కోమటికుంట గ్రామాలను సందర్శించి తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగింది. పిల్లలు వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా వారి దగ్గరికి వెళ్లి పిల్లలను పనిలో పెట్టుకో రాదని యజమానులకు సూచించారు. 14 సంవత్సరాలలోపు పిల్లలు పాఠశాలలో ఉండాలి కానీ బడిబయట ఉండరాదర నీ తల్లిదండ్రులకు సూచించారు. డ్రాపోర్టు కాకుండా పిల్లలను తల్లిదండ్రులు రెగ్యులర్గా పంపించాలని కోరారు.

# కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలి : మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్



యాచారం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 9): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని, సమిష్టి కృషితో అధిక స్థానాలను గెలుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్ లో బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చభాష అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను అవస్థలపాలు చేస్తుందని, ఈ యొక్క సంక్షేమం పథకం అర్హులైన ప్రజలకు అందడం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కెసిఆర్ హయాంలో ప్రజలే పాలకులుగా ఉన్నారని, ప్రతి సంక్షేమ పథకం గడపగడపకు అందిందని, ప్రతి ఒక్క టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంక్షేమ పథకాలు అందడంలో పాలుపంచుకున్నారని గుర్తు చేశారు. అదే మాదిరిగానే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమించి, పార్టీ గెలుపొందడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అత్యధిక సీట్లు గెలిచి, ప్రజలకు తుమ్మపై ఉన్న విశ్వాసాన్ని గుర్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి , మాజీ సర్పంచ్లు వర్త్యావత్ రాజు నాయక్, రమావత్ జగదీష్ నాయక్, హబీబుద్దీన్, బండిమీద కృష్ణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కారింగ్ యాదయ్య, శంకర్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్లు శశికళ, స్వరూప, కలమ్మ, నాయకులు బీ ఆర్ఎస్ యూత్ నాయకులు కాజు మొహమ్మద్, మండలి గోపాల్, సంగం రాజు వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది

## గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



షాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 09 ) :షాబాద్ మండలం అంతారం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కొరకు 20 లక్షల (ఎన్ఆర్ఇజిఎస్) నిధులతో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,మాజీ ఎంపీటీసీలు వెంకట్ రెడ్డి,అశోక్, చెన్నయ్య, మాజీ సర్పంచులు జనార్ధన్ రెడ్డి,శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,లింగం,బుచ్చయ్య,ప్రభాకర్ రెడ్డి, పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరాటే కోచింగ్ సెంటర్ ప్రారంభించిన.. అందెల

★గ్లాడియేటర్స్ కరాటే, తైక్వాండో అకాడమీలు ప్రారంభం ★మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 09): ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో మార్షల్ ఆర్ట్స్ విద్యను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని కరాటే కోచింగ్ సెంటర్ ప్రారంభించిన అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ 9వ డివిజన్ ప్రెస్ కాలనీలో చంద్రశేఖర్ సమక్షంలో గ్లాడియేటర్స్ కరాటే మరియు తైక్వాండో అకాడమీ కరాటే కోచింగ్ సెంటర్ ఆదివారము భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆందెల శ్రీరాములు యాదవ్ మాజీ కార్పొరేటర్ నిర్మల సునీత శ్రీకాంత్ గౌడ్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అలాగే గ్రీన్ హోమ్స్ కాలనీలో కీర్తి బ్యూటీ పార్లర్ ను కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం అందెల శ్రీరాములు మాట్లాడుతూ... ప్రస్తుత సమాజ పరిస్థితిలో మార్షలాడ్స్ విద్యను ప్రతి ఒక్కరు కచ్చితంగా నేర్చుకోవాలని ముఖ్యంగా అమ్మాయిలు తమపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కొనేందుకు మార్షల్ ఆర్ట్స్ విద్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మార్షల్ ఆర్ట్స్ విద్యపై తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలని ఆత్మ రక్షణతో పాటు క్రమశిక్షణ పట్టుదల మానసిక,ధైర్యం ఏర్పడుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఎం సి 1,2 అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి తోట అమరేందర్ రెడ్డి, పవన్ కుమార్, మహేందర్, జయంత్ రెడ్డి, ప్రవీణ్ చారికాలనీవాసులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



జిల్లేడు చౌదరి గూడ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి9): బీ ఆర్ ఎస్ హయాంలోనే గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందాయని సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ పడకంటి వెంకటేష్ తెలిపారు. మండల కేంద్రము లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అంజయ్య యాదవ్ ఎంఎల్ఏ గా ఉన్న సమయంలో గ్రామాల రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. మాజీ ఎంఎల్ఏ అంజయ్య యాదవ్ ను విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ రాములు, మాణయ్య, నర్సింలు,నరేష్ గౌడ్,మల్లేష్,మాదారం నర్సింలు,బాలరాజు ఉన్నారు.

# చిత్రపురి కాలనీలోని ప్రజాభిప్రాయ సేకరణ...



మణికొండ, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 9) ః మణికొండ మున్సిపల్లోని బిఆర్ ఎస్ మణికొండ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో ప్రభాకర్రెడ్డి చిత్రపురి కాలనీలో రో హౌసెస్కి వెళ్లి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లు, నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇక్కడి రిజార్వాయర్ ఎంతైనా ఉన్నదని, చిన్న పిల్లలకు కేటాయించిన టాట్ లాట్ ఆటస్థలంలో రో హౌలు కట్టారని తెలియపరుస్తూ, సోసైటి బై లాస్ప్రకారం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం చేయాలన్న వారు ముందుకు రావాలని ఉదాహరణకు రోడ్డు వేయడానికి మున్సిపల్ బడ్జెట్ కేటాయించినా కూడా వీరు అభ్యతరం చెప్పినందు వలన రోడ్డు దుస్థితి అలాగే కోనసాగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతారాం దూళిపాళ మాట్లాడుతూ స్థానికులకు ఎల్లవేళల అండదండలుగా బిఆర్ఎస్ ఉంటుందని, సదరు అధికారులు సమస్యలపై స్పందించి కార్యరూపం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, రమణమూర్తి, బాలాజీ, గుట్టమీది నరేందర్, మాల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణ్రావు, గౌరుకంటి విఠల్, బండమీది మల్లేష్, ఉపేంద్రనాథ్రె డ్డి, ఏర్పుల శ్రీకాంత్, యాలల కిరణ్, రామసుబ్బారెడ్డి, సందీప్, సుమ నళిని, బోడ్డు శ్రీధర్, తిరుపతి, మహేందర్, కుంబగళ్ల ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో ప్రజలకు మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్కు వినతి



గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 09) : గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు మంచినీటి సదుపాయాన్ని కల్పించేందుకు చొరవ చూపాలని నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్గౌడ్ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను వారు మర్యాదపూర్వకంగా కలిసి మంచినీటి సమస్యను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు మంచినీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీటి సదుపాయాలు సరిగ్గా లేక స్థానికంగా ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారన్నారు. ప్రతి నెల నీటి కోసం అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుందని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్గౌడ్, కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, నార్సింగి మార్కెటింగ్ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, శ్రీకాంత్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహరాజ్ జయంతోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలి

★గిరిజన సంఘాల నాయకులతో కలిసి సన్నాహక సమావేశంలో ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్నాయక్

కడ్తాల్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 09): గిరిజన బంజారాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతోత్సవాన్ని ఈనెల 15న కడ్తాల్ మండల కేంద్రంలో వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లుగావిస్తున్నట్లు లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జడ్పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని తాండాలు, గ్రామాలకు చెందిన గిరిజన సంఘాల నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, తాండల ప్రజలు తరలివస్తున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవ వేడుకల సన్నాహక సమావేశాన్ని మండల కేంద్రంలోని గిరిజన సేవాలాల్ సేన సంఘం భవనంలో ఆదివారం ఏర్పాటుచేశారు. సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతినాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్నాయక్, గిరిజన సంఘాల నేతలు హాజరయ్యారు. ఈసందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నేతలు జవహర్లాల్ నాయక్, పత్యానాయక్, హిరాసింగ్, శంకర్నాయక్, బిక్కు నాయక్, శ్రీను, పాండు, హరిలాల్, వినోద్, తులసీరామ్, రాజు, కిషన్, లక్ష్మణ్, తులసి, పాండు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో బిజెపి పార్లమెంట్ సభ్యులు డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన మాజీ ఉపసర్పంచ్ సీమ గోపాల్ కుసురు రవికుమార్ పలువురు ముఖ్య యువ నాయకులను బిజెపి పార్టీ కండువను వేసి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డికె అరుణమ్మ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరికి ఉపయోగం ఉన్నావని తెలిపారు రాబోయే ప్రాంతీయ ఎలక్షన్లో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పని చేసి పార్టీకి బలోపేతం కి కృషి చేస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భాజపా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్మనూరులో డోలహారణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధిలోని కన్మనూరులో ఆదివారం మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వర్కిటి రాజ వర్ధన్ రెడ్డి మనుమరాలి డోలాహరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మాజీ మంత్రితో పాటు పెద్దమందడి మరియు అడ్డాకుల మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు సోషల్‌మీడియా వారియర్స్ సభ్యులు పాల్గొన్నారు

## అభిమన్యు రెడ్డిని, వివాహ మహోత్సవానికి ఆహ్వానించిన అభిమన్యు యువసేన సభ్యులు



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** రాజాపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామపంచాయతీ గుర్రంపల్లి ఆంజనేయులు గౌడ్ కుమారుడు గుర్రంపల్లి సురేష్ గౌడ్ యొక్క వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ యువ నేత అభిమన్యు రెడ్డికి తన నివాసంలో కలిసి పెళ్లి పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్,జనార్దన్ గౌడ్,గోపి గౌడ్,సురేష్ గౌడ్ ఉన్నారు.

## ఓన్ని వేడుకలో పాల్గొన్న పట్ల ప్రభాకర్ రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం షా గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఇబ్రహీంపల్లి గ్రామం బిఆర్ఎస్ పార్టీ నాయకుడు యాదయ్య కూతురు చంద్రిక ఓన్ని కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి,వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. ఆయన తోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు యువ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** శనివారం ప్రమాదవశాత్తు మరణించిన కల్లుగీత కార్మికుడు కొండేటి శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మల్లయ్య గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారునాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనూలు గ్రామంలో కల్లు గీసే క్రమంలో శ్రీనివాస్ గౌడ్ మృతి చెందడం బాధాకరమని మల్లయ్య గౌడ్ అన్నారు. రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు ఫకీరయ్య గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, నాగర్ కర్నూల్ మండల గౌడ సంఘం అధ్యక్షులు కిషోర్ గౌడ్, పెద్దపల్లి మాజీ సర్పంచ్ బాలస్వామిగౌడ్, సంజీవ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ గౌడ్ తదితరులు శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

## మొగిలమ్మను పరామర్శించిన యువజన సంఘం సభ్యులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన దొడ్ల మొగిలమ్మ మదనాపురం నుండి కొన్నూరు వెళ్తున్న ఆటో నుండి జారీ కిందపడిపోవడం వలన బ్రెయిన్ లో రక్తం గడ్డకట్టడం జరిగింది నిరుపేదకుటుంబానికి చెందిన మొగులమ్మకు ఆర్థికంగా చాలా ఇబ్బందిగా ఉంది. విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు మహబూబ్నగర్‌లోని నేహా సన్ షైన్ హాస్పిటల్‌లో మొగిలమ్మ ను పరామర్శించి 20000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు రవీందర్ యాదవ్, జనరల్ సెక్రెటరీ,కన్వీనర్ సుంకాల కుర్మన్న,అశోక్, గేమ్స్ సెక్రెటరీ మహేష్ (ఆర్మీ) సీనియర్ సభ్యులు మహేష్ యాదవ్, గూడూషా, కిరణ్, వై. రాజు, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని గురుకుంట గ్రామానికి చెందిన పుట్ట మధు(37)మూర్ఛ వ్యాధి తగ్గడంలేదనే కారణంతో చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. వివరాల్లోకెళ్తే గురుకుంట గ్రామానికి చెందిన పుట్ట యాదయ్య కుమారుడు పుట్ట మధు మూర్ఛ రోగం కారణంగా37వయస్సు వచ్చిన మధుకు వివాహం కాలేదు,మూర్ఛ వ్యాధి తగ్గదని,వివాహం కాదని భావించి,పుట్ట మధు జీవితంపై విరక్తితో ఆదివారం గురుకుంట గ్రామానికి చెందిన అబ్దుల్ షమీ వ్యవసాయ పొలంలో చింతచెట్టుకు ఉరి వేసుకొని చనిపోయినట్లు మధు తల్లి పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాల సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకున్నది వివరాలు ఇలా ఉన్నాయి వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన కుమ్మరి చిన్న కొండన్న మోటార్ సైకిల్ పై గోపాల్పేట నుండి వనపర్తికి వెళ్ళుచుండగా తాడిపర్తి గొల్లోని మిట్ట దగ్గర గుర్తుతెలని వాహనం ఢీకొట్టడంతో మోటార్ సైకిల్ నుంచి పడి ఉండడంతో విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి తన ఫోను ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు అనంతరం 108 వాహనం ద్వారా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన అడ్డాకుల మండల మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన గోద గోపాల్ గౌడ్ మాతృమూర్తి గోద సుందరమ్మ గత మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న అడ్డాకుల మండల మాజీ జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం గోద గోపాల్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో అడ్డాకుల మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, శాఖాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోద జయన్న గౌడ్, శ్రీరాములు, శాఖాపూర్ బారాస గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కావలి నాగరాజు, యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రాజేందర్, రాము, చిన్న సాగర్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## కామ్రేడ్ కే. యాదగిరి ఆశయాలను కొనసాగించాలి

**- పెత్తందారుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించిన నాయకుడు**

**- సిపిఐ (ఎం. ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి. హనుమంతు**



**అమరచింత, మేజర్ న్యూస్:** విప్లవోద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పై ఉద్యమించిన కామ్రేడ్ కె.యాదగిరి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి సి. హనుమంతు మాట్లాడారు. ఆదివారం అమరచింతలోని మార్క్స్ భవనంలో కామ్రేడ్ యాదగిరి యొక్క సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ విప్లవోద్యమ నిర్మాణానికి పునాదులు వేసిన మహా నాయకుడు అని కొనియాడారు. పెత్తందారుల దోపిడికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలను నడిపిన గొప్ప వ్యక్తి అని అన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణం కు కృషిచేసిన గొప్ప నాయకుడు కోల్పోవడం పార్టీకి తీరని లోటుయని విచారం వ్యక్తం చేశారు. నేటి యువత పెడదారిన పడకుండా ప్రజా సమస్యలపై ఉద్యమ స్ఫూర్తితో కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం. ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకుడు ప్రసాద్, మండల కార్యదర్శి కె. రాజన్న, డివిజన్ కార్యదర్శి బి. గణేష్, నాయకులు కురుమన్న, ఆశన్న, భక్తి, జిలాని, రమేష్, మురళి, ఏసన్న, మనీ వర్ధంతి తదితరులు పాల్గొన్నారు.

## ధరూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీ చేసేందుకు అఖిలపక్ష రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని మనవి

**ధరూర్ మేజర్‌న్యూస్:** పార్లమెంటు, అసెంబ్లీ, మున్సిపాలిటీ, మండల ఏర్పాటులో భాగంగా గద్వాల నియోజకవర్గంలో అత్యధిక జనాభా గల మండలంగా ఉన్న ధరూర్ మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే కచ్చితంగా ధరూర్ మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని, ధరూర్ రెవెన్యూ పంచాయతి క్రింద గతంలో బురెడ్డి పల్లి,జాంపల్లి కలుపుకొని ధరూర్ పంచాయతిగా ఉండగా జనాభా ప్రతిపాదికన బూరెడ్డిపల్లి,జాంపల్లి గ్రామ పంచాయతీలుగా చేయడం జరిగింది. ధరూర్ మున్సిపాలిటీ చేయుటకు జనాభా ప్రాతిపదికన 12 వేలకు పైగా జనాభా గలదు.. ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు అనువుగా ఉన్నాయి. గద్వాల జిల్లా కేంద్రంలో నూతన మండలాల ఏర్పాటుకై జరిగే సన్నాహక సమావేశంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు మద్దతుగా నిలిచి గద్వాల నియోజకవర్గంలో మరోక మున్సిపాలిటీ ధరూర్ అయ్యేందుకు కృషి చేయాలని ధరూర్ గ్రామ ప్రజలు, యువకులు, మేధావులు, రైతులు కోరుతున్నారు. త్వరలోనే మున్సిపాలిటీ ఏర్పాటు కొరకు ధరూర్ గ్రామ ప్రజలు, యువకులు, మేధావులు, రైతులతో కలిసి ఉద్యమ కార్యచరణ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## గిరిజన విద్యార్థి సంఘం పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గిరిజనుల సమస్యల పరిష్కారం కొరకు ఫిబ్రవరి 12వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన చలో ఢిల్లీ పోస్టర్ ను మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సూర్వీర్ సేవాలాల్ మహారాజ్ జయంతి (ఫిబ్రవరి 15) ను జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని, లక్కీషా బంజారా విగ్రహాన్ని పార్లమెంట్ హాల్లో ప్రతిష్టించాలని, బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను గుర్తించి రాజ్యాంగం 8వ షెడ్యూల్లో చేర్చాలని, జాతీయస్థాయిలో బంజారాలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, హాతి రాం భావోజీ మఠానికి సంబంధించిన ఆస్తులను కాపాడి, టీటీడీ బోర్డు లో బంజార లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ పూర్యా నాయక్, కార్తీక్, అభిషేక్, నరేష్, బూత్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బస్వరాజు, మహబూబ్ నగర్ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## కొత్త రేషన్ కార్డులకు మోక్షం ఎప్పుడో ...?



**కృష్ణ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే ఫుడ్ సెక్యూరిటీ కార్డు తప్పనిసరిగా ఉండాల్సిందే, మరి కొత్త రేషన్ కార్డులకు మోక్షం ఎప్పుడని కున్సి బీఆర్ఎస్ యువ నాయకులు ఎం.భీమ్ ఆదివారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా రేషన్ కార్డు కావడంతో ఇతర పథకాలకు ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డుల కోసం ప్రజలు ప్రజా పాలనలో, గ్రామ సభలో దరఖాస్తులు చేసుకున్న వివరాలు రాలేనే వారుమళ్ళీ ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలకు గత మూడు రోజుల కిందట ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులతో పాటు మార్పులు ,చేర్పులకు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటించినప్పటికీ మీసేవ కేంద్రాలకు బారులు తీరిన ప్రజలు మధ్యాహ్నం వరకే ఈసీ బ్రేక్ వేసిందంటూ వార్తలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా అసహనానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనంతరం ఈసీ రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియ మేము అడ్డుకోలేదని స్పష్టంచేసిన, కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ మోసానికి తెర లేపిందని ఆయన విమర్శించారు. మీ సేవ కేంద్రాల్లో కేవలం రేషన్ కార్డులో యాడింగ్ కోసం మాత్రమే అవకాశం కల్పించిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ పనిచేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి లేదని ఇలా ప్రజలను గందరగోళానికి గురిచేయడం సరికాదన్ని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీ ల హామీలు అమలుతో పాటు త్వరలో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, వృద్ధులకు పింఛన్లు మంజూరు చేసి మిగతా పథకాలు అమలు చేయాలని బీఆర్ఎస్ యువ నాయకులు డిమాండ్ చేశారు.

## రేషన్ షాపుల్లో ప్లాస్టిక్ బియ్యం వచ్చాయని కలకలం

### - అపోహాలు వద్దు ప్రభుత్వం ప్రోటీన్స్ కలుపుతున్నారు - డీలర్స్





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం రేషన్ షాపు లలో బియ్యం తీసుకున్న వారికి ప్లాస్టిక్ బియ్యం వచ్చాయని గ్రామస్తులు చెబుతున్నారు. నీళ్లలో బియ్యం నానబెడితే పైకి తేలుతుందని ఎంతసేపు నానబెట్టిన బియ్యం నానడం లేదు. పైకి తేలుతున్నాయని చెప్పారు. పై పెచ్చు తెల్లగా నురగలు వస్తున్నాయి. ఫెవికొల్‌ల, బంక బంకగా ఉన్నందున ఈ దెబ్బకి బియ్యం తీసుకోవడానికి జనాలు భయపడుతున్నారు. డీలర్ లు, ప్రభుత్వం రేషన్ బియ్యం పై అవగాహన కల్పించడం లేధు. ప్లాస్టిక్ బియ్యం అని పలు అనుమానాలతో బియ్యాన్ని అమ్ముకుంటున్నారు. ఇదే ఆసరాగా తీసుకొని దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. వెంటనే స్పందించిన రేషన్ డీలర్స్ ఆరోగ్యకరమైన, రోగ నిరోధకశక్తి పెంపొందించడానికి బియ్యంలో ప్రభుత్వం ప్రోటీన్స్ కలుపుతున్నారు అని డీలర్స్ తెలపడం జరిగినది . ఇది కేవలం ప్రజలలో రేషన్ బియ్యం పై అవగాహన లేక బయ బ్రాంతులకు చెందవద్దన్నారు, త్వరలో రేషన్ షాపుల వద్ద బ్యానర్ లు పెట్టి అవగాహన కార్యక్రమాలు చేస్తాము అని మిడ్జిల్ మండల రేషన్ డీలర్స్ ప్రకటనలో తెలిపారు.

## పశువైద్య అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి

### - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి






**పెద్దముందడి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం, దొడగుంటపల్లి గోపాలమిత్ర కేంద్ర పరిధిలోని చిన్నమందడి గ్రామం నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వనపర్తి టౌన్ వారి సౌజన్యంతో, మహబూబ్ నగర్ జిల్లా పశుగణాభివృద్ధి సంఘం మరియు వనపర్తి జిల్లా పశు వైద్య మరియు పశువర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరమున కు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, పాల్గొని పాడి రైతుల గురించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరానికి ఒక దూడ వచ్చేలా పాడి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులను త్రాగించాలని, సాధ్యమైనంత వరకు గోపాల మిత్రుల ద్వారా కృత్రిమ గర్భధారణ ద్వారానే పశువులను కట్టించుకోవాలని, ప్రత్యేకించి ఇటువంటి ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఇట్టి కార్యక్రమానికి పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి స్థానిక పశువైద్యాధికారులు డాక్టర్ విజయకుమార్ డాక్టర్ గణేష్, డాక్టర్ సురేష్ జెవిఓ జగదీష్ కుమార్ పశు వైద్య సిబ్బంది రాజేష్, మాధవయ్య, కాంతారావు, కొండన్న, మరియు గోపాల మిత్రులు రాఘవేంద్రారెడ్డి, నరసింహ, రవికుమార్ మరియు సూపర్వైజర్ జయసింహ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మ్యాన్ కైండ్ రెప్రజెంటేటివ్ అభిజిత్ కూడా పాల్గొన్నారు. మిల్క్ ఈల్డ్ కాంపిటీషన్లో భాగంగా గుర్తించిన పాడి రైతులకు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం మహబూబ్నగర్ వారు బహూకరించిన మొదటి, రెండవ, మూడవ బహుమతులను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందించడం జరిగింది. మార్కెట్ యార్డ్ కమిటీ నుంచి వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, డైరెక్టర్లు సూరి, శారదమ్మ సెక్రెటరీ సరోజ సూపర్వైజర్ కూడా పాల్గొనడం జరిగింది. రైతులు పెద్ద మొత్తంలో తమ పశువులను తీసుకుని వచ్చి, ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అభివృద్ధి దేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

### - నూతన ఎంపీడీఓ కార్యాలయం బీటీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** అభివృద్ధి దేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మహమ్మదాబాద్ నూతన మండలం ఏర్పాటు అయిన తర్వాత మండల పరిషత్ గండీడు నుండి కార్యకలాపాలు నిర్వహిస్తుండేవారు. ప్రభుత్వం నూతన మండలాలకు ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేయాలని సిబ్బందిని నియమించుకోవాలని సూచించడంతో ఆదివారం మండల కేంద్రంలో నూతన ఎంపీడీఓ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నూతన కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యాయని అన్నారు మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు అనంతరం చిన్నయ్య పల్లి నుండి మంగంపేట తాండకు బీటీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దేవన్న మహమ్మదాబాద్ ఇన్చార్జి ఎంపీడీఓ నరేందర్ రెడ్డి. తాసిల్దార్ తిరుపతయ్యా. పంచాయతీ కార్యదర్శులు రాఘవేందర్ రెడ్డి. హాజీ. ప్రవళిక. వెంకటమ్మ. అంజి. నాయకులు మాజీ ఎంపీపీ శాంతి. మాజీ పిఏసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు కెఎం నారాయణ. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాఘవేందర్ రెడ్డి. మాజీ ఎంపిటిసి చెన్నయ్య. మాజీ కోఆప్షన్ రహీం. విష్ణు. ముకుందం. లక్ష్మీకాంత్ రెడ్డి. బాలరాజ్. కేశవులు. ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చలో కొడంగల్ విజయవంతం చేయండి

### - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యస్ ఆర్. రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని నియోజకవర్గ. మండలాల నుండి బిఆర్ఎస్ కుటుంబసభ్యులు సోమవారంమధ్యాహ్నం 12:30 గంలకు కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ వస్తున్నారు కాబట్టి జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి రైతు నిరసన దీక్ష కార్యక్రమంని విజయం చేయాలని ఆదివారం నారాయణపేట జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు యస్. రాజేందర్ రెడ్డి ప్రకటనల్లో పేర్కొన్నారు

## ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకం నమోదు



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** రాజాపూర్ మండలంలోని చోక్కంపేట గ్రామంలో ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన సంవత్సరానికి 436 రూపాయలు చెల్లిస్తే సాధారణ మరణం అయితే తక్షణమే రెండు లక్షల రూపాయలు.ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన 20 రూపాయలు అంగవైకల్యం,యాక్సిడెంట్ కి ఒక లక్ష రూపాయలు తక్షణమే ఇవ్వబడుతుంది.మండల ప్రజలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోగలరనీ ప్రతి రోజు మండలం లోని ఒక రోజు ఒక గ్రామనికి మేము మా సిబ్బంది కలిసి ఇన్సూరెన్స్ గురించి అవగాహనా కల్పించి అర్హులైన ఖాతాదారు లందరికి భీమా చేస్తామని సీ.యస్.పి ఆపరేటర్ షబ్బీర్ అన్నారు.గ్రామ ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు నరిగే యాదయ్య,సురేష్,అజిమ్ తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
**8008622757**